


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఆగస్టు 24, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

14మంది భారతీయ పర్యాటకుల మృతి

7 లో..

## దౌత్య మార్గాల ద్వారా రష్యా-ఉక్రెయిన్ వివాద పరిష్కారం

- ఇరు దేశాలు కలిసి సంప్రదింపులు జరపాలి
- అందుకు భారత్ సహకించేందుకు సిద్ధం
- ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి
- ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు



2 లో..



## హత్యాచార నిందితుడు రాయ్‌కు కస్టడీ

14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశం

7 లో..



## నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

### 14మంది భారతీయ పర్యాటకుల మృతి

ఖాట్మండ్,ఆగస్ట్23 : నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్ది నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం

మిగతా 2 లో

## తెలంగాణ ప్రభుత్వం మరో

# కీలక అడుగు

- వివిధ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసే ప్రయత్నం
- స్పీడ్ పేరుతో కొత్తగా కార్యాచరణకు శ్రీకారం
- నేరుగా సిఎం రేవంత్ సమీక్షించేలా ప్రణాళిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక మిషన్ చేపట్టింది. స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) పేరుతో కొత్త కార్యాచరణ రూపొందించింది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19ప్రాజెక్టులు, పనులను స్పీడ్ పరిధిలోకి తెచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని స్వయంగా పర్యవేక్షిస్తారు.

హైదరాబాద్,ఆగస్ట్23 : పనులతీరు, పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలనేది స్పీడ్ ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన

మిగతా 2 లో



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం గతంలో నిర్వహించిన అనుభవం ఉంది కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సిఎం రేవంత్



2



## సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

- తుంగతుర్తి ఘటనలో పోలీసుల అత్యుత్సాహం
- జర్నలిస్టులను కూడా వదలడం లేదు
- రుణమాఫీ చారాణ వంతు కూడా కాలే
- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

తమ సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరితే స్పందించలేదన్నారు. రుణమాఫీపై వాస్తవాలను బయటపెడుతున్నందుకు దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. కేటీఆర్‌తో పాటు పలువురు భారాస నాయకులు డీజీపీని కలిశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫిర్యాదు చేశారు.

హైదరాబాద్,ఆగస్ట్23 : గురువారం తిరుమలగిరిలో భారాస ధర్నా శిబిరంపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. శిబిరాన్ని పోలీసులే తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో బాంబుల సంస్కృతి మళ్లీ వచ్చిందని డీజీపీకి చెప్పారు. అనంతరం మీడియాతో

మిగతా 2 లో

## రుణమాఫీపై కావాలనే

# బీఆర్ఎస్ యాగీ

- గతంలో లాగా అప్పులు చేసి పెట్టడం లేదు
- కేసీఆర్ ప్రభుత్వంలా మోసం చేయట్లేదు
- తన ఫామ్‌హౌజ్ అక్రమమైతే కూల్చేయవచ్చు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఆగస్ట్ 23 :ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన విరీడియా సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.

మిగతా 3 లో



## సినీనటి హేమకు ఊరట

మా సస్పెన్షన్ ఎత్తివేత

3 లో..



## నోట్లు వెదజల్లి రీల్స్

పోలీసుల అదుపులో హర్ష

2 లో..

## రుణమాఫీలో సమస్యల పరిష్కారం

- క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ
- అందుబాటులోకి ప్రత్యేకంగా మొబైల్ యాప్
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



హైదరాబాద్, ఆగస్ట్ 23 :

రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ. 2లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధి కారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మిగతా 2 లో

# పిల్లల విద్య కోసం ఏ ఫండ్ బెటర్?

**రాజేశ్.. మ్యూచువల్ ఫండ్స్‌కు కొత్త. తన కుమారుడి ఉన్నత విద్య కోసం రాబోయే 12 ఏండ్లపాటు నెలకు రూ.5వేల చొప్పున పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే ఏ మ్యూచువల్ ఫండ్ స్కీంను ఎంచుకోవాలో తెలియక సతమతమవుతున్నాడు. ఈ అయోమయం ఒక్క రాజేశ్‌కే కాదు.. విద్య, సొంతిల్లు, రిటైర్మెంట్ ఫండ్ తదితర లక్ష్యాల సాధన కోసం పెట్టుబడి మార్గాలను అన్వేషిస్తున్న ఇంకా ఎందరిదో. మరి మార్కెట్, ఆర్థిక నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.**



### ఇది గుర్తుంచుకోండి

ముందుగా మీ పిల్లలను ఏం చదివించాలనుకుంటున్నారో.. దానికి ప్రస్తుతం అవుతున్న ఖర్చెంతో తెలుసుకోవాలి. ఆ మొత్తానికి 6 నుంచి 8 శాతం చొప్పున వార్షిక ద్రవ్యోల్బణం కలపాలి. పన్నులు ఇతరత్రా వ్యయాలనూ లెక్కించి ముందుకెళ్తే మరీ మంచిది. ఉదాహరణకు మీరు కోరుకుంటున్న కోర్సుకు ఇప్పుడు రూ.10 లక్షలు అవుతుందని అనుకుందాం. దీనికి 6 శాతం వార్షిక ద్రవ్యోల్బణాన్ని 12 ఏండ్లకు జోడిస్తే సుమారు రూ.20.12 లక్షలు అవుతుంది. కాబట్టి ఈ మొత్తం కోసం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) కింద 12 ఏండ్లు ప్రతి నెలా పెట్టుబడిగా మీరు రూ.6,244 పెడితే సహజంగా అందే 12 శాతం ప్రతిఫలంతో ఆశించిన నగదును సమకూర్చుకోవచ్చు. మీరు పెట్టే పెట్టుబడి రూ.8,99,136. రాబడి రూ.11,13,006.58. మొత్తం రూ.20,12,142.58 పొందవచ్చు. ఈ రకమైన రాబడులను అందించే మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మార్కెట్‌లో ప్రస్తుతం చాలానే ఉన్నాయి. అనేక బ్యాంకులు, ఇతరత్రా సంస్థలూ వాటిని అందిస్తున్నాయి. ఒక్కసారి పరిశీలించి, మీకు అనువైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ ఒడిదుడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి మీ రిస్క్ ప్రొఫైల్‌నుబట్టి ఓ నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. ఇందుకు మార్కెట్ ఎక్స్‌పర్ట్స్, మ్యూచువల్ ఫండ్ సలహాదారులను సంప్రదించడం చాలా మంచిది. తద్వారా మరింత మెరుగైన ఫలితాలను అందుకోవచ్చు. కాగా, కన్జర్వేటివ్ రిస్క్ ప్రొఫైలైతే లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను, మాడరేట్ రిస్క్ ప్రొఫైలైతే మల్టీ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌ను ఎంచుకోవడం మేలని మార్కెట్ పండితులు సూచిస్తున్నారు.




## కొటక్ ఎఫ్‌డీలు ఆకర్షణీయం

డిపాజిట్లను ఆకట్టుకోవడానికి ఒక్కో బ్యాంక్ క్రమంగా వడ్డీరేట్లను పెంచుతున్నాయి. దీంట్లో భాగంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం వరకు పెంచింది. రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై సీనియర్లకు అదనంగా 85 బేసిస్ పాయింట్లు వడ్డీని పెంచింది. 23 నెలల నుంచి మూడేండ్ల లోపు డిపాజిట్లపై రెగ్యులర్ వడ్డీరేటును స్థిరంగా ఉంచిన బ్యాంక్.. సీనియర్ సిటిజన్లుకు మాత్రం ఐదు బేసిస్ పాయింట్లు సవరించింది. కానీ, మూ దేండ్ల నుంచి నాలుగేండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీని అర శాతం సవరించింది. దీంతో రెగ్యులర్ వడ్డీరేటు 6.50 శాతం నుంచి 7 శాతానికి చేరుకోగా, సీనియర్ సిటిజన్లకు 7 శాతం నుంచి 7.60 శాతానికి చేరుకున్నది. అలాగే నాలుగేండ్ల నుంచి ఐదేండ్ల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై రేటును 6.25% నుంచి 7 శాతానికి, సీనియర్ సిటిజన్లకు 7.60 శాతానికి పెంచింది.

# బుల్‌ట్రెండ్‌లోనే మార్కెట్




వడ్డీ రేట్ల తగ్గింపు సంకేతాలతో యూఎస్ ఫెడ్ మరింత బలాన్ని ఇవ్వడంతో నెలరోజులుగా జరుగుతున్న మార్కెట్ ర్యాలీ మరింత స్పీడందుకుంది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ-50 ఇండెక్స్ గతవారంలో 488 పాయింట్లు పెరిగి ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 21,457 పాయింట్ల వద్ద నిలిచి, వరుసగా ఏడో వారంలో సైతం లాభాలతో ముగిసింది. ఈ వారంలో కూడా బుల్‌ట్రెండ్ కొనసాగుతుందన్న అంచనాల్ని మెజారిటీ టెక్నికల్ అనలిస్టులు వెల్లడించారు. గ్యాప్ అప్ ఓపెనింగ్‌లతోపాటు ఇంట్రాడే ఒడిదుడుకులు తక్కువగా ఉండటం బుల్‌ట్రెండ్ పటిష్ఠతను సూచిస్తున్నదని సామ్కో వెంచర్స్ సీఈవో జిమిత్ మోదీ తెలిపారు. దాదాపు అన్ని రంగాల షేర్లూ ర్యాలీలో పాలుపంచుకోవడం, ముఖ్యంగా ఐటీ, కొన్ని బ్యాంకింగ్ దిగ్గజాలు వేగంగా పెరగడం మరింత అప్‌ట్రెండ్‌కు సంకేతమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా చెప్పారు. ర్యాలీని మిస్ అయ్యామన్న ఇన్వెస్టర్ల భావన, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో మార్కెట్లో మూమెంటం కొనసాగుతుందని యాక్సిస్ సెక్యూరిటీస్ టెక్నికల్ అనలిస్ట్ రాజేశ్ పాల్వియా అంచనా వేశారు. మార్కెట్ తగ్గుదల కొనుగోళ్లకు అవకాశమని ట్రేడర్లు, ఇన్వెసర్లకు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ సీనియర్ టెక్నికల్, డెరివేటివ్ అనలిస్ట్ కునాల్ షా సూచించారు.

### మద్దతు శ్రేణి 21250-21,300

ఆప్షన్ రైటింగ్ యాక్టివిటీ ప్రకారం ఈ వారం నిఫ్టీకి 21250-21,300 శ్రేణి తక్షణ మద్దతు అందించవచ్చని, 21,500-21,600 పాయింట్ల శ్రేణి వరకూ పెరగవచ్చని రాజేశ్ పాల్వియా విశ్లేషించారు. ఈ శ్రేణిని దాటితే 21,800 వరకూ ర్యాలీ జరిగే ఛాన్స్ ఉంటుందన్నారు. పటిష్ఠమైన మూమెంటం నిఫ్టీని 21,700-22,000 పాయింట్ల స్థాయికి నడిపిస్తుందని కునాల్ షా అంచనా వేశారు. స్వల్పకాలిక కరెక్షన్లను క్వాలిటీ షేర్ల కొనుగోలుకు ఉపయోగించుకోవాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ అనలిస్ట్ సుభాష్ గంగాధరన్ సూచిస్తూ సమీప భవిష్యత్‌లో మరింత పెరుగుదలను మార్కెట్ టెక్నికల్స్ వెల్లడిస్తున్నాయని వివరించారు.



## మెరుస్తున్న బంగారం 'ధర'..

### పురాతన డిజైన్ ఆభరణాలపై వధువుల మోజు..!

భారతీయలకు అందునా మహిళలకు బంగారం అంటే ఎంతో ఇష్టం.. ప్రతి మహిళకూ ఆభరణాలపై మోజు ఉంటుంది. పెండ్లిండ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయడంతోపాటు తమకు ఉన్న ఆభరణాలు ధరించడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఎప్పటికప్పుడు కొత్త మోడల్ ఆభరణాలపై మనస్సు పారేసుకునే అతివలు.. ఇప్పుడు పురాతన కాలం నాటి డిజైన్లు గల ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రత్యేకించి పెండ్లిండ్లలో నవ వధువు కోసం వారి తల్లిదండ్రులు బంగారంపై ఎంత వెచ్చించడానికైనా వెనుకాడరు. ద్రవ్యోల్బణం ప్రభావంతో రోజురోజుకు బంగారం ధర పెరుగుతున్నా ఆభరణాల కొనుగోలుకు మొగ్గుతున్నారు. గతేడాది పెండ్లిండ్లలో ఆభరణాల కొనుగోలుకు తల్లిదండ్రులు సగటున రూ.5-7 లక్షలు ఖర్చు చేస్తే, ఈ ఏడాది రూ.10 లక్షలు ఖర్చు చేస్తున్నారని ముంబై జవేరి బజార్ జ్యువెల్లరీ వ్యాపారులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా వధువులు పురాతన డిజైన్లపై మోజు పెంచుకుంటున్నారని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్ చైర్మన్ సాయం మెహ్రా తెలిపారు. గత నెల 23 నుంచి ఈ నెల 15 వరకు 35 లక్షల వివాహాలు జరిగాయి. ఈ సీజన్‌లో కోల్‌కతా జ్యువెల్లరీకి మంచి గిరాకీ వచ్చిందన్నారు. పెండ్లిండ్ల కోసం ఈ నెల 13కల్లా బంగారం కొనుగోళ్లు నిలిచిపోయాయన్నారు. పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో ఈ ఏడాది పది గ్రాముల బంగారం (24 క్యారెట్స్) ధర రూ.64 వేల వరకూ వెళుతుందన్నారు. దక్షిణ భారత దేశంలో పురాతన జ్యువెల్లరీకి డిమాండ్ పెరిగిందన్నారు సాయం మెహ్రా. గతేడాదితో పోలిస్తే 15 శాతం గిరాకీ ఎక్కువైందని చెప్పారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో భారీ మొత్తంలో బంగారం, ఆభరణాల కొనుగోళ్లు జరిగాయి. స్వచ్ఛమైన బంగారం ఆభరణాల కోసం ప్రజలు మొగ్గు చూపుతుండటంతో సేల్స్ పెరుగుతున్నాయి. తూర్పు రాష్ట్రాల పౌరులు, కుటుంబాలు కూడా బంగారం ఆభరణాల కోసం తమ బడ్జెట్ 10-15 శాతం పెంచుకుంటున్నారని సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండీ సువంకర్ సేన్ తెలిపారు. బంగారం, వజ్రాభరణాల కోసం 15 శాతం బడ్జెట్ కేటాయించినా.. ఆభరణాల కొనుగోలులో వజ్రాభరణాలకు గిరాకీ పెరిగిందన్నారు.

# 20 నుంచి కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్..




దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ కియా ఇండియా తన ఎస్‌యూవీ కియా సొనెట్ అప్‌డేటెడ్ వర్షన్ కియా సొనెట్ ఫేస్‌లిఫ్ట్ కారును వచ్చే ఏడాది మార్కెట్లో ఆవిష్కరించనున్నది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (అడాస్)తో వస్తున్న కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్ ఈ నెల 20 నుంచి ప్రారంభం అవుతాయి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ300 మోడల్ కార్లకు గట్టి పోటీ ఇవ్వనున్నది. 2019లో సెల్టోస్, 2020లో కార్నివాల్ ఎంపీపీ తర్వాత కియా మార్కెట్లోకి తెచ్చిన కారు సొనెట్.. కియా మోటార్స్ కార్ల విక్రయాల్లో కీలక భూమిక పోషిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో గల ప్రొడక్షన్ యూనిట్ ద్వారా సెల్టోస్, కార్నివాల్, సొనెట్ ఆవిష్కరించిన కియా ఇండియా.. సొనెట్ ఫేస్ లిఫ్ట్ కూడా ఇక్కడ నుంచే మార్కెట్లోకి తేనున్నది. తాజా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు ఎల్‌ఈడీ లైట్ బార్ కనెక్ట్ టూ టెయిల్ లైట్స్ ఉంటుంది. ఎనిమిది సింగిల్ టోన్ కలర్ ఆప్షన్లలో లభించనున్నది. ఎక్స్ లైన్ వేరియంట్ టూ డ్యుయల్ టోన్ కలర్స్ లో వస్తుంది. ఆలీవ్, వైట్, సిల్వర్, గ్రే, బ్లాక్, రెడ్, బ్లూ, క్లియర్ వైట్, రెడ్ విత్ బ్లాక్ రూఫ్, వైట్ విత్ బ్లాక్ రూఫ్ డ్యుయల్ టోన్ కలర్స్ ఉంటాయి. సొనెట్ ఫేస్ లిఫ్ట్ 10.25 అంగుళాల మెయిన్ టచ్ స్క్రీన్ డిస్ ప్లే, 10.25 అంగుళాల ఎల్ సీడీ డ్రైవర్ డిస్ ప్లే యూనిట్ ఉంటాయి. ఈ కారు 360-డిగ్రీల కమెరా రేర్ వ్యూ, స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్, సెవెన్ స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్, కియా కనెక్ట్ స్కిల్ విత్ అమెజాన్ అలెక్సా తదితర ఫీచర్లు ఉంటాయి. ఫార్వర్డ్ కొల్లిషన్ వార్నింగ్ , అవాయిడెన్స్ అసిస్ట్, లేన్ కీప్ అసిస్ట్ వంటి అడాస్ ఫీచర్లతో వస్తోంది కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్. కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు రెండు పెట్రోల్, ఒక డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.0 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజన్ గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 172 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ 81 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.5 లీటర్ల సీఆర్డీఐ డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 113 బీహెచ్పీ, 250 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఐఎంటీ, సెవెన్ స్పీడ్ %--% డీసీటీ యూనిట్ కలిగి ఉంటాయి.

# పొదుపు ఖాతాపై నిఘా




### పరిమితికి మించి డిపాజిట్లతో చిక్కులు

### ఐటీ రూల్ 114ఈ గురించి తెలుసా?

మనలో చాలామందికి ఒకటి లేదా అంతకన్నా ఎక్కువే సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్స్ ఉంటాయి. వీటిల్లో తరచూ నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్ కూడా ఉండనే ఉంటాయి. ఇంటి కంటే బ్యాంక్ పదిలమని కొందరు.. అవసరమున్నప్పుడు తీసుకోవచ్చు అప్పటిదాకా ఖాతాలో ఉండే నగదుకు వడ్డీ వస్తుందని ఇంకొందరు భావించి డిపాజిట్లు చేస్తూ ఉంటారు. అయితే ఈ పొదుపు ఖాతాల్లో లావాదేవీలకు ముఖ్యంగా డిపాజిట్లకూ ఓ పరిమితి ఉంటుందని మీకు తెలుసా? ఈ పరిమితి దాటితే మీరు ట్యాక్స్ పేయర్ పరిధిలోకి వస్తారని గమనించారా? అసలు ఆదాయ పన్ను (ఐటీ) నియమ, నిబంధనలు ఏం చెప్తున్నాయి.

### నిపుణుల మాట ఇదీ..

నల్లధనాన్ని నిరోధించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు ఫైనాన్షియల్ రిపోర్టింగ్ స్టేట్‌మెంట్లను సబ్మిట్ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసిందని ట్యాక్స్ నిపుణులు చెప్తున్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నిర్దేశిత మొత్తాన్ని మించి లావాదేవీలు జరిగినైట్టైతే ఆ వివరాలను ఈ స్టేట్‌మెంట్లలో ఆయా సంస్థలు తెలియజేయాల్సి ఉంటుంది. పొదుపు ఖాతాల్లో నగదు వేసినా, తీసినా.. షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు పెట్టినా.. క్రెడిట్ కార్డు ఖర్చులు, విదేశీ కరెన్సీల కొనుగోలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఇలా ఏం జరిగినా ఐటీ శాఖకు తెలిసిపోతుంది.

### రూ.10 లక్షలు దాటితే..

రోజులో లక్ష రూపాయలు, ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల రూపాయలు ఎవరికైనా చెందిన ఒకటి లేదా అంతకుమించిన సేవింగ్స్ అకౌంట్స్‌ల్లో డిపాజిట్ లేదా విత్‌డ్రా అయితే ఐటీ శాఖకు బ్యాంకింగ్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు ఆ వివరాలను తెలియపర్చాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చెప్తున్నది. అయితే కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో ఇది వర్తించదు. కరెంట్ ఖాతాకు ఈ పరిమితి రూ.50 లక్షలు, ఆపైనే ఉన్నది. కాగా, ఈ లావాదేవీలకు కారణమైన నగదు ఎక్కడి నుంచి వచ్చిందనేది తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందనే ఆర్బీఐ ఈ పరిమితుల్ని తీసుకొచ్చింది.

### 114ఈపై అవగాహన ఉండాలి

ఐటీ సెక్షన్ 1962లోని 114ఈ నిబంధన కిందే సేవింగ్స్ ఖాతాల్లోని పరిమితికి మించిన లావాదేవీలను ఐటీ శాఖకు బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు చెప్తున్నాయి. అందుకే 114ఈపై అవగాహన ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అకౌంట్స్ నుంచి జరిగే ఆదాయ, వ్యయాలకు సంబంధించినదే ఈ రూల్. బ్యాంక్ ఖాతా సేవల్ని అందించే ప్రతీ బ్యాంకింగ్ సంస్థ, సహకార బ్యాంకులకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం వర్తిస్తుంది. కాబట్టి నిబంధనలకు విరుద్ధంగా ఏ లావాదేవీని బ్యాంకర్లు, ఎన్‌బీఎఫ్‌సీలు దాచవు. సేవింగ్స్ ఖాతాల్లో మీరు వేసే, తీసే నయాపైసా లెక్కలోకి వస్తుంది. పరిమితి దాటితే పన్ను



# విద్యార్థులు విశ్వం పై అవగాహన పెంచుకోవాలి
# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 23

విద్యార్థులు విశ్వం పై అవగాహన పెంచుకోవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు నందు చంద్రయాన్-3 మిషన్ విజయాన్ని స్మరించుకుంటూ విద్యార్థులకు చిత్రలేఖనం పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రహాలు, నక్షత్రాలు, ఉపగ్రహాలు వంటి వాటిపై పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు అయిత పద్మ, ఏనుగు రజిత, జి.తరంగిణి, ఉపాధ్యాయులు జి.రాజేశం, పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్ అర్షియాఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 23

సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. నష్టం కలిగించే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించి ఉపాధ్యాయ ఉద్యోగులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి నర్సయ్య, పిఆర్టియు టిఎస్ జిల్లా కార్యదర్శి అంతడుపుల గంగారాజం, వేముల మధు, కలవకోట కార్తీక్, సిద్దె గంగారాజం, వెనుగంటి గిరిధర్, కొల్లూరి భీమయ్య లు పాల్గొన్నారు.



# పాఠశాల మధ్యాహ్న భోజన
# పథకం అమలు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 23

జగిత్యాల జిల్లా పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ నాయబ్ తహసీల్దార్ వరప్రసాద్ జగిత్యాల, ఫుడ్ఇన్స్పెక్టర్ కె రాజేంద్ర ప్రసాద్ మండల గిర్దవర్ లు దేవదాస్, పద్మయ, జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో మధ్యాహ్న భోజన పథకం అమలును మరియు అంగన్వాడీ కేంద్రాలు ఉప్పుమడుగు, అయోధ్య సెంటర్ లను పరిశీలించడం జరిగింది.



# భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్
# నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం

### బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 23...... సికింద్రాబాద్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి తలపెట్టనున్న సభ్యత నమోదు కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ఈసారి మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలందరూ పాల్గొనాలని పెద్ద సంఖ్యలో సభ్యత నమోదు చేయించాలని మేకల సారంగపాణి కోరారు. గత ఐదు సంవత్సరాల క్రితం నుండి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమైందని రానున్న కార్పొరేషన్ ఎలక్షన్ లో గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా జంట నగరాలలో నంబర్ వన్ స్థానంలో సికింద్రాబాద్ నియోజకవర్గం నిలబెట్టాలని సారంగపాణి కోరారు. సిద్ధాంతాలు ఆశయాల పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సభ్యత్వ%శీ% తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని మనము ప్రతి ఇంటింటికి వెళ్లి వారిని సభ్యులుగా చేర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కన్వీనర్ గా ఎన్నికైన కనకట్ల హరి ని సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. డివిజన్లు, బూతుల వారిగా సభ్యత్వ నమోదు ఇన్చార్జిలను నియమించుకొని నమోదు కార్యక్రమంలో అందరినీ భాగస్వామ్యం చేయాలని కనకట్ల హరి కోరారు. ఈ సమావేశానికి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా రవి ప్రసాద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, వేణు యాదవ్,వెంకటేష్ గౌడ్,శారదా మల్లేష్, పోచయ్య, దిలీప్, ఆకారం రమేష్, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముది రాజ్, రాము వర్మ, శ్రీధర్, రాజేష్ నయర్, సేతు మహేష్, దత్త సాయి పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

### ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి.



ములుగు, ఆగస్టు 23, వార్త మిర్రర్, జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్ తొ కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో మళ్లీ ఒకసారి సమావేశం నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి అన్ని శాఖల సమన్వయంతో రహదారుల వారిగా సమీక్ష చేస్తామన్నారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు.ఎస్పి శభరిష్ మాట్లాడుతూ వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ, ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, డిఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను నిస్సహాయ పరిస్థితి నుండి బయటకు తీసుకురావడమే ఈ గుర్తింపు శిబిరం ముఖ్య ఉద్దేశ్యం.

### అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు తప్పకుండా అందించడం జరుగుతుంది.

**- ITDA ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా.**




ఏటూర్ నాగారం, ఆగస్టు 23,వార్త మిర్రర్, మూడవ రోజు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు సీతక్క ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలీంకో సంస్థ హైదరాబాదు వారి సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు గాను అర్హులను గుర్తించు శిబిరమును ఎటూరునాగారం లోని గిరిజన భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %×ుణూ% ప్రాజెక్టు అధికారి చిత్రా గారు మిశ్రా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్న ప్రతిభాపాటవాలు కలిగి ఉన్న నైపుణ్యవంతులని, వారికి సరైన చేయూతను అందిస్తే అద్భుతాలు సృష్టించగలరని అన్నారు. సాటి వారి తోడ్పాటు, సరైన సహకారం అందిస్తే దివ్యాంగులు కూడా ఎవరిపైనా ఆధార పడకుండా వారి పనులు వారే చేసుకోగలుగుతారని అన్నారు. ఆ ముఖ్య ఉద్దేశ్యంతో నే దివ్యాంగులు వారి వెనుకబాటుకు కారణమైన వైకల్యాన్ని జయించి ముందడుగు వేసేలా వారికి అవసరమైన సహాయ ఉపకరణాలు మరియు పరికరాలు అందించుటకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఇక్కడికి విచ్చేసిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా ఉపకరణాలు అందిస్తున్న అలింకో సంస్థ ప్రతినిధులను మరియు ఈ శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్న మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ - ములుగు జిల్లా సిబ్బందిని అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన వారిలో కొందరికి సదరం సర్టిఫికెట్లు లేవనే విషయాన్ని దివ్యాంగులు కొందరు %×ుణూ ాూ% గారి దృష్టికి తీసుకురాగా %ణ=ణూ% తరపున ప్రత్యేకంగా ఓ అధికారిని ఇక్కడ ఏర్పాటు చేశామని కావున సదరం సర్టిఫికెట్లు రానివారు ఆ అధికారికి తమ దరఖాస్తులను సమర్పిస్తే సదరం క్యాంపు సమయం లో సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత మాట్లాడుతూ ఏటూరు నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం %ు% వాజేడు ప్రాంతాలకు చెందిన దివ్యాం గులకు సహాయ ఉపకరణాలు పరికరాలను అందించుట కొరకు అర్హులైన దివ్యాంగుల గుర్తింపు శిబిరాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో వారి సౌకర్యార్థమై ఏటూరునాగారం కేంద్రం గా గిరిజన భవన్ లో ఈ అర్హులను గుర్తించు శిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కావున హాజరైన దివ్యాంగులు అందరూ ఇట్టి శిబిరాన్ని ఉపయోగించుకొని వారికి అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు.ఈ రోజు కన్నాయిగూడెం మండలం నుండి హాజరు కాలేకపోయిన వారు శనివారం రోజు కన్నాయిగూడెం మండల కేంద్రం లో నిర్వహించబోవు శిబిరానికి హాజరు కావచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఏటూరునాగారం ప్రాజెక్టు శ్రీమతి %జూ% ప్రేమలత గారు మాట్లాడుతూ ఈరోజు ఈ శిబిరానికి 5 మండలాల నుండి అధికసంఖ్యలో దివ్యాంగులు హాజరు కావడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి లోకి వెళ్లేలా చర్యలు చేపట్టిన ఈ 5 మండలాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం వైకల్యం పైబడినటువంటి వారిని మరియు 80% వైకల్యం పైబడినటువంటి వారిని ప్రత్యేకంగా గుర్తించి వారి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలను నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఈరోజు ఏటూరునాగారం లోని గిరిజన భవన్ లో ఈ సహాయ ఉపకరణాలు అందించుటకు అర్హులను గుర్తించు శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఈ శిబిరం ద్వారా ఈ పరిసర ప్రాంతాల్లోని అనేకమంది దివ్యాంగులు లబ్ధి పొందుతారని తెలిపారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పూజారి మాణిక్యం భాస్కర్ లు మాట్లాడుతూ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తన పుట్టిన నేలపై, తన నియోజ కవర్గంపై మమకారంతో ముఖ్యంగా దివ్యాంగులకు ఈ సహాయ ఉపకరణాలు అందించు కార్యక్ర మం చేపట్టడం మా దివ్యాంగులకు ఎంతో ప్రయోజనకరం అని అన్నారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి చొరవ చూపినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం వెంకటాపురం మండలాల లు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, ఎంపీ ఓ శరత్, అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది 5 మండలాల నుండి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వరి పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

రైతులందరూ తప్పనిసరిగా తమ వరి పొలాలలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. శుక్రవారం ఆయన చిర్రకుంట గ్రామంలోని బొలిశెట్టి శ్రీనివాస్ రైతుకు చెందిన వరి పొలంలో కాలిబాటలు తీయు విధానం, దాని ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, వరి పొలాలలో కాలిబాటలు తీయుట వలన వానాకాలం వరి పంటను ఎక్కువగా ఆశించు సుడిదోమా ఉధృతిని తగ్గించుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా తూర్పు పడమరగా మడిలో ప్రతి రెండు మీటర్లకు 20 నుంచి 25 సెంటీమీటర్ల ఎడంతో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవడంతో పంటకు గాలి, వెలుతురు, సూర్య రశ్మి బాగా అంది, పంట ఏపుగా పెరుగుతుందని, రైతులు ఎరువులు వేయడానికి, పురుగుల మందు పిచికారి చేసుకోవడానికి సౌకర్యంగా ఉండడంతోపాటు పంటను బాగా పరిశీలించుటకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బొలిశెట్టి శ్రీనివాస్, గంధ రాంచందర్, కోట్రంగి శ్రీనివాస్, సోదరి యాదగిరి, చిరంజీవి లు పాల్గొన్నారు.




# మారకద్రవ్యాలకు అలవడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు
# డీఎస్పీ రాజశేఖర్రాజు

మిర్యాలగూడ, ఆగస్టు 23:-( వార్త మిర్రర్) మారకద్రవ్యాలకు అలవాటు పడి విద్యార్థులు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. శుక్రవారం కే ఎన్ ఎం డిగ్రీ కాలేజీలో మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మారకద్రవ్యాల వల్ల కలుగు దుష్ప్రభావాల గురించి సైబర్ నేరాలు, డయల్-1930, షీ టీం, డయల్ -100 ల యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. పోలీసు నిర్వహించే సదస్సులో పాల్గొని చట్టాలపై అవగాహన తెచ్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రెండవ పట్టణ సీఐ నాగార్జున, ఒకటో పట్టణ ఎస్సై సుధీర్ కుమార్ మరియు శేఖర్ లు కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్. విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# విధులను సమర్థవంతంగా నిర్వహించాలి
# -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కేటాయించిన విధులను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కే శ్రీకళ, శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, శాఖా పరంగా కేటాయించిన విధులను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.కాగా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కె శ్రీకళ నిర్మల్ జిల్లా నుండి బదిలీపై జిల్లాకు వచ్చారు.




# పదవి విరమణ అధికారికి ఘన సన్మానం

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కార్పొరేట్ లో సిఎంసి జిఎం గా బాధ్యతలు నిర్వహించి, ఆగస్టు 31న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏరియా ఇంచార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని శాలువాతో, ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గతంలో ఏరియా జిఎం గా, నిజాయితీగల అధికారిగా మోహన్ రెడ్డి పేరు గడించారని, సింగరేణికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా ఏఐటీయూసీ, సిఐటియు, పలు కార్మిక సంఘాలు సైతం కార్పోరేట్ జి ఎఫ్ మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఎస్ఓ ఎం రవీందర్, ఈ అండ్ ఎం ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఆర్కే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఐఈడీ డీజీఎం రాజన్న, సీనియర్ అధికారులు, ఏరియా ఉన్నత అధికారులు, ఏఐటీయూసీ, సిఐటియు, పలు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

యువత మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు ఆకర్షితులై, వాటికి బానిసలై, బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, మదర్ థెరిస్సా పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి సూచించారు. శుక్రవారం మదర్ థెరిస్సా పాఠశాలలో యువత మత్తు పదార్థం దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి లు మాట్లాడుతూ, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై, ఎంతోమంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల మెరుగైన సమాజం నిర్మించవచ్చనని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చ వచ్చునని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని, జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలని, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మత్తుకు బానిసలు కావడం వల్ల సమాజంలో అనర్ధాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలి

### ఓటర్ నమోదుపై శిక్షణ

మిర్యాలగూడ ,ఆగస్టు :-23 (వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బి ఎల్ ఓ , ఏపీపీ తదితర విషయాలపై శుక్రవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం కే ఎన్ ఎం డిగ్రీ కళాశాల లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ హరిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము మరియు ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 01/01/2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే స్పెషల్ సమ్మరీ రివిజన్ ఏర్పాటు చేసి లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, ప్రతి బి ఎల్ ఓ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ కల్పన జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, చింతకాయల రామచంద్రు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సత్య నారాయణ, రామకృష్ణ, భాష, ఫణి, సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార దాహం తప్ప.. మహేశ్వరం మీద సబితాకు ప్రేమ లేదు

### రైతు రుణాలు ఎవరికి మాఫీ కాలేదో చెప్పాలి.

### మహేశ్వరం నుంచి గెలిచి - చేవేళ్ల రైతుల కోసం పోరాటమా?

### వచ్చే ఎన్నికల్లో సబితా స్థానచలనం తప్పదా?



మహేశ్వరం ప్రతినిది వార్త మిర్రర్ ఆగస్ట్ 23 : రైతు రుణాలను మాఫీ చేయాలని ధర్నా చేసిన బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఎవరి అసెంబ్లీ నియోజకవర్గంలో వారు కూర్చొంటే మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి మాత్రం చేవేళ్ల నియోజకవర్గంలో కూర్చున్నారు.దీంతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హవాకు నియోజకవర్గం మారనుందన్న అనుమానాలు లేవనెత్తుతున్నారు ఇక్కడి ప్రజలు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను పట్టించుకోకుండా పక్క నియోజకవర్గం రైతుల కోసం సబితా ధర్నాలో పాల్గొనడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ ను భవిష్యత్తులో తట్టుకోవటం కష్టం – సీఎం రేవంత్ రెడ్డి సైతం ముచ్చర్ల సభలో ఫోర్త్ సిటీ ఇన్చార్జిగా కేఎల్ఆర్ ను ప్రకటించడంతో మాజీమంత్రి సబితమ్మ జీర్ణించుకోలేక పోతుందని చెబుతున్నారు .అందుకే అధికారం లేక కేఎల్ఆర్ ను తట్టుకోలేక వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం వదిలి మరోచోటకు వలస పోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల గ్రామంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, రిజిస్టర్లు, రికార్డులు, తరగతి గదులు, వంటశాల, ఆహార సామాగ్రిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి, మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, ఆహారం తీసుకోవడానికి ముందు కచ్చితంగా చేతులు శుభ్రపరచుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె మోహన్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ భూములలోని ఇల్లు, స్థలాలను నీటిపారుదల శాఖ కాపాడాలి మట్టిమనిషి పాండురంగారావు



మిర్యాలగూడ, ఆగస్టు 23:-న్యాయ స్థానం ద్వారా వందలాది పోలీసులతో ఖాళీ చేయించిన మన మిర్యాలగూడ కోట్ల విలువైన ఎన్ఎస్పి ఇళ్ళు, స్థలాలు కోటీశ్వరులైన ప్రజలకు ఎలాంటి సేవలు చేయని మిర్యాలగూడలో అసలు నివాసం ఉండని నాయకులకు నీటిపారుదలశాఖ ఇళ్లు, స్థలాలు కాపాడాలని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు కోరారు.సమాజంలో జరిగిన, జరుగుతునన్ని అన్యాయాలు, అక్రమాలు దుర్మార్గాలకు నేరాలకుసూత్రదారులు అధికారులు, రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు.ప్రధాన సూత్రదారులు అయితే నాయకులేనన్నారు.ఏ నేరం ఏ ఘోరం ఏ పాపం చూసినా దాని వెనక కీలకం వీళ్ళేనన్నారు.ఇప్పుడు మనం నాగార్జున సాగర్ జలాశయం విషయానికి పరిమితం అయితే నాగార్జున సాగర్ జలాశయం నుండి ఎడమకాలువ చివరి దాకా గమనిస్తే రాజకీయ నాయకులు, అధికారులు చిన్నా పెద్ద తేడా లేకుండా ఆ కులం ఈ కులమని బేధం లేకుండా అందరూ దొరికినంత దోచుకున్నారు. గత పాలకులైన తెలుగుదేశం, కాంగ్రెస్, బిఆర్ఎస్ మూడు పార్టీల నాయకులు దర్జాగా ఎన్ఎస్పి ఇళ్ళు భూములు ఖబ్జా చేసారు. అధికారంలో లేనప్పుడు ఖబ్జాదారులను ఖాళీ చేయిస్తామని ప్రగల్బాలు పలికిన వాళ్ళు అధికారంలోకి రాగానే ఖబ్జా లను స్వాధీనం చేసుకోకుండా, ఆ ఖబ్జా దారులనే పార్టీలోకి తీసుకుని వాళ్లకు పదవులు కూడా కట్టబెట్టారన్నారు. నాగార్జున సాగర్ నుంచి ఖమ్మం వరకు అంతే (వుంది )లేదు.సాగర్ కు సంబంధం లేని నాయకులు, అధికారులు, కలెక్టర్ లాంటి ఐఏఎస్ లు కూడా దర్జాగా భవంతులు కట్టుకున్నారన్నారు. సంవత్సరానికి ఒక రోజు కూడా ఉండి చావరన్నారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన ఇద్దరు రెండు ఆధిపత్య సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఈ ఖబ్జాలకు కీలక సూత్ర దారులుఇప్పుడు సాగర్ లో మిర్యాలగూడలో ఆ ప్రయత్నాలు మొదలు పెట్టారు.గత సమైక్యంధ్ర పాలనలో ఖబ్జాలు చేసిన నాయకులను హై కోర్ట్, లోకాయుక్త న్యాయపోరాటం ద్వారా ఖాళీ చేయిస్తే కులం అడ్డం పెట్టుకుని అధికారులను బెదిరించి కొందరు నాయస్థానాన్ని తప్పు దోవ పట్టించి కొందరు, దర్జాగా తెరాస పార్టీలో చేరి ఖబ్జాలు, వెలగబెట్టి ఇప్పుడు కాంగ్రెస్ లోచేరి ఇంకొందరు మాజీ తెలుగుదేశం నాయకులను అడ్డం బెట్టుకుని మళ్ళీ ఖబ్జా లకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఖమ్మం మంత్రి సిపారసుతో ఈ నెలలో పదవి విరమణ చేస్తున్న ఒక (ఆ మంత్రి సామాజిక వర్గానికి చెందిన) అధికారి, ఒకరిద్దరికిగతంలో కోర్టు ద్వారా ఖాళీ చేసిన వాళ్లకు మళ్ళీ కేటాయిస్తున్నాడన్నారు. అంతే కాకుండా ఈ అధికారికి పదవి కాలం కూడా పొడిగిస్తున్నారు. ఇతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇతను పదవీవిరమణ చేసాక మళ్ళీ అధికారంలోకి రాకుండా చూడాలన్నారు.హైకోర్టు లోకాయిక్త అదేశాలిచ్చాక వందలమంది పోలీసులు వచ్చి ఖాళీ చేసిన ఇళ్లను సిగ్గులేకుండా ఈ నాయకులు మళ్ళీ అడగడం అధికారులు ఇవ్వడం ఎంత బరితేగింపో అర్ధంచేసుకోవాలన్నారు.హైద్రాబాద్ లో ఎలా అయితే హైడ్రా తరపున ఖబ్జా చేసి కట్టిన ఇళ్లను కూలుస్తున్నారో అలా నాగార్జునసాగర్ నుండి నిడమనూరు, త్రిపురారం, మిర్యాలగూడ, నేరేడుచర్ల, పొంచర్ల, కోదాడ, ఖమ్మం, వైరా, కల్లూరు వరకు ఆక్రమణలకు గురైన నీటిపారుదల శాఖ భూముల లోని అక్రమ కట్టడాలను కూల్చాలన్నారు.ఖబ్జా చేసిన ప్రభుత్వ ఇళ్ళను స్వాదినం చేసుకోవాలన్నారు.దాదాపుగా ఆక్రమణ దారులు అందరు ఇప్పుడు కాంగ్రెస్ లోనే వున్నారు.ప్రజలు దుర్మార్గలకు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు సమావేశంలో మట్టిమనుసులు ఇంద్రపల్లి గురువయ్య, దేగ వీటి పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి అమ్ముతున్న నిందితుల అరెస్టు...200 క్వింటాళ్ల బియ్యం, లారీ స్వాధీనం

### రేషన్ బియ్యం క్రయవిక్రయాలు చేసే వారిపై పిడి యాక్ట్, రౌడీషీట్ ఓపెన్ చేస్తాం

### డిఎస్పి రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ, ఆగస్టు 23:-( వార్త మిర్రర్) వివిధ చిన్న చిన్న పిడిఎస్ (రేషన్) బియ్యం వ్యాపారుల వద్ద నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అట్టి బియ్యాన్ని పాలిష్ పెట్టి నూకలుగా మార్చి ట్రేడింగ్ పేపర్లను ఉపయోగించి అమ్ముతున్న 9 మంది నిందితులను అరెస్టు చేసి 200 క్వింటాళ్ల బియ్యం స్వాదీనం చేసుకున్నామని స్థానిక డిఎస్పి కె.రాజశేఖర్ రాజు తెలిపారు. మిర్యాలగూడ పట్టణం పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈనెల 22 సోమవారం సాయంత్రం పూట మిర్యాలగూడ మండలం జంకుతండాలోని శ్రీలక్ష్మి మినీ ప్యాడి రైస్ మిల్ వద్ద రెండు వాహనాలలో రేషన్ బియ్యం ఉన్నవి అనే సమాచారం మేరకు పోలీసు సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా మిల్లు యజమాని అయినా ధనావత్ నరేందర్ వివిధ చిన్న చిన్న రేషన్ బియ్యం కొనుగోలు చేసే వ్యాపారుల వద్ద నుండి తక్కువ ధరకు కొన్న బియ్యాన్ని పాలిష్ పట్టి నూకలుగా మార్చి కొంతమంది వ్యాపారుల ట్రేడింగ్ పేపర్లను ఉపయోగించి హైదరాబాదులోని కంపెనీలకు అమ్ముతానని ఒప్పుకున్నారన్నారు. అక్కడ ఉన్న రెండు వాహనాలలో గల 391 బస్తాలలో ఉన్న సుమారు 200 క్వీ%శీ%టాళ్ల పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితులైన ధనావత్ నరేందర్ ను రమావత్ శ్రీను, దిరావత్ సోనీ, ఊట్ల వేంకటేశ్వర రావు, పసుమర్తి నాగేశ్వరరావు, బీర్ల వెంకట్ రెడ్డి ను విచారించగా వారు రేషన్ బియ్యంను కొనుగోలు చేసే వ్యాపారుల వద్ద తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ట్రేడింగ్ కంపెనీలు కలిగిన పోతుగంటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, కొమ్మన పట్టాభి రామయ్య అను వ్యక్తుల వద్ద నుండి వారి కంపెనీ ట్రేడింగ్ పేపర్లను తీసుకొని నూకలుగా మార్చిన పిడిఎస్ బియ్యాన్ని హైదరాబాదుకు ట్రేడింగ్ కంపెనీలకు పంపిస్తే వారు బేవరేజ్ కంపెనీలకు పంపిస్తారని విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు చేసి 200 క్వింటాళ్ల బియ్యం, అశోక్ లేలాండ్ లారీ, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని 9 మంది నిందితులను స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచినట్టు తెలిపారు. కేసును చేదించిన రూరల్ సీఐ కె. వీరాబాబు, ఎస్ఐ కె.నరేష్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర రావు, కానిస్టేబుల్లు దస్రూ, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, నాగయ్య, సైదయ్య, మహేష్,సైదా నాయక్, వెంకటేశ్వర్లు హెూం గార్డ్ మురళీలు పాల్గొన్నారు.



## రాయికల్ మండల పాఠశాల క్రీడల నిర్వహణ సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఎంఆర్సి లో మండల విద్యాధికారి గంగాధర్ అధ్యక్షతన మండల క్రీడల నిర్వహణ గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 న అండర్ 14-17 బాలికలకు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్ సెప్టెంబర్ 3 న అండర్ 14-17 బాలురకు కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ సెప్టెంబర్ 4న అండర్ 17 బాల-బాలికలకు అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అండర్ 14 బాల-బాలికలకు 1-12011,అండర్ 17 బాల-బాలికలకు1-1-2008 సంవత్సరం తర్వాత జన్మించిన వారు అర్హులని, అండర్ 14 బాలురకు 55 కేజీల బరువులోపు అర్హులని తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొను బాల బాలికలు తప్పనిసరిగా పాఠశాల నుండి పుట్టిన తేదీ ధ్రువీకరించే పత్రాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయుల సంతకంతో తీసుకొని రావాలని సూచించారు. మిగతా సందేహాల గూర్చి పిడి కృష్ణ ప్రసాద్ మండల కన్వీనర్ ని ఈ నెంబర్ లో 9440037393 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడీలు పీఈటీలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల అన్ని రకాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎండి అజీజ్ తెలిపారు. ట్రస్మా మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గ్రేస్ లిటిల్ హార్ట్స్ పాఠశాల డైరెక్టర్ డైరెక్టర్ వి శ్యాం కుమార్, ప్రధాన కార్యదర్శిగా లతా కోచింగ్ సెంటర్ లత శ్రీ, కోశాధికారిగా సారంగ రావు, గౌరవ అధ్యక్షులుగా సమ్మిరెడ్డి లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం అజీజ్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు .ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పాణి, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి డి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు దేవన్న లు పాల్గొన్నారు.



## తార్నాక డివిజన్ నూతన అసిస్టెంట్ ఇంజనీర్ గా వేణు

### మర్యాదపూర్వకంగా డిప్యూటీ మేయర్ ను కలిసిన ఏ ఈ వేణు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 23... తార్నాక డివిజన్ నూతనంగా అసిస్టెంట్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వేణు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,టీటీయూసి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లను తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి పని తీరుతో డివిజన్ లో మరింత అభివృధి అవ్వాలని అలాగే డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా చూడాలని తెలిపారు.



## రాధని హత్య చేసిన మావోయిస్టులు క్షమాపణ చెప్పాలి.... టిఎస్ పి జేఏసీ

### ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 23.... మావోయిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన ప్రజాస్వామ్య మార్గంలో, జనజీవన స్రవంతిలో ప్రజా జీవితాన్ని గడపాలని సిద్ధమైనటువంటి, దళిత ఆడబిడ్డ రాధ ని హత్య చేసిన మావోయిస్టు పార్టీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని, ఈ సంఘటనపై పౌర హక్కుల సంఘం నాయకులు ,మేధావులు, వివిధ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు,ప్రగతిశీల, దళిత,బహుజన సంఘాలు తక్షణమే స్పందించాలని ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ , దళిత్ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ వలిగొండ నరసింహ పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.



## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 23 :( వార్త మిర్రర్ )

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి అండగా నిలబడి మరోసారి మానవత్వం చాటుకున్నారు. నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన అనమోని లింగస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.. లింగస్వామి కూతురు వివాహం శుక్రవారం చౌటుప్పల్ లోని జయశ్రీ గార్డెన్లో జరిగింది. వివాహానికి హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి రూ . 50వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## అద్దాలు ఎత్తుకెళ్లారు..తిరిగి మళ్ళీ యధా స్థానానికి చేర్చారు

వార్త మిర్రర్ కథనాలకు విశేష స్పందన ..



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 23 :( వార్త మిర్రర్) యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూలమలుపులతో జనం ఇబ్బందులు పడుతున్నారని గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ శ్రీ గురుజి ఆధ్వర్యంలో కల్కి మిషన్ సహకారంతో ప్రమాదాలు జరగకుండా మూలమలుపుల దగ్గర అద్దాలు వేసి ఉండగా వాటిని గత వారం క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి పోయారని వార్త శీర్షికలలో కథనాలు రావడంతో వెంటనే తీసుకెళ్లిపోయిన వారే మళ్లీ తిరిగి యధా స్థానంలో ఆ అద్దాలను అమర్చి వెళ్లిపోయారు,ఆ అద్దాలపై కొంచెం ఘాటు కాట్లు ఉండడంతో ఆ అద్దాలను తీసుకెళ్లిన వారే మళ్ళీ పెట్టి వెళ్లారని గుర్తించారు,ఇలాంటి పనులు చేయడం సరైనది కాదనీ విచిత్రంగా కనిపించింది,గ్రామాల్లో వెంటనే పోలీస్ వారు ఇలాంటి సంఘటనలు మరొకరు చేయకుండా చూడాలన్నారు, వార్త కథనాల ద్వారా శీర్షికలో ప్రచురించిన మీడియా సోదరులకు ధన్యవాదాలు తెలిపారు



## జనగాం హైస్కూల్ లో సీసీ కెమెరాలు ప్రారంభించిన SI జగన్

## పాఠశాలను భవిష్యత్తు తరాలకోసం కాపాడుకుందాం

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 23 :( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి నారాయణపూర్ మండల కేంద్రంలో చదువుకున్న పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని సంస్థాన్ నారాయణపురం %ూ×% జగన్ అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను %ూ×% జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన గ్రామ యువకులు, ప్రజలు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతోమంది మేధావులను అందించిన పాఠశాలను, భవిష్యత్తు తరాలకోసం కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. హెడ్ మాస్టర్ ఉదయ మేడం మాట్లాడుతూ పాఠశాలను ఉన్నతంగా తీర్చుదిద్దుకోవడానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ బృందం కూడా తమవంతు కృషి చేసి మంచి ఫలితాలు వచ్చే విధంగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.






# విద్యార్థుల సహాయం అభినందనీయం

## -చౌటుప్పల్ సీఐ అశోక్ రెడ్డి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 23

వరద బాధితులకు చిన్నారులు సహాయం అందించడం అభినందనీయమని చౌటుప్పల్ సీఐ అశోక్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చందన స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం కలిసి 17వేల రూపాయలను విరాళంగా సేకరించి సిఐ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయనాడ్ వరద ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారికి తమ వంతు సహాయంగా విరాళాలు అందించినందుకు విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. పాఠశాల యాజమాన్యం ఇలాంటి సేవా కార్యక్రమాల చేయడం ద్వారా పిల్లలకు చిన్నతనం నుండి ఎదుటివారికి, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి నైతిక బాధ్యతలను వారిలో పెంచుతుందని కొనియాడారు. విద్యార్థులు ప్రతిరోజు న్యూస్ పేపర్ చదివి అందులోని సమాచారాన్ని గ్రహించి మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థులనుద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయులు కే స్వప్న, పద్మ, గీత, రేణుక, జగదీశ్వరి, అర్చన, కవిత, శ్రీలత ,రమా ,దీపా, లావణ్య పాల్గొన్నారు.

# దేవరకొండలో ఏబీవీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై భారీ ర్యాలీ,ధర్నా

దేవరకొండ ఆగస్టు 23 వార్త మిర్రర్



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు దేవరకొండలో పలు కళాశాలలో విద్యార్థులతో విద్యార్థుల సమస్యలపై భారీ ర్యాలీ,ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో దున్నపోతుపై వాన కురిసినట్టు ప్రభుత్వా పాలన ఉందని,ప్రభుత్వాలు మద్యం పైన ఉన్నంత శ్రద్ధ విద్యార్థులపై లేకుండా పోయింది అని వారు మండి పడ్డారు.గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను చిన్నచూపు చూడడంతో విద్యార్థి నిరుద్యోగులను ఐక్యమత్యం చేసి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 2023 ఆగస్టు 1న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో మార్పు కోసం మహా యుద్ధం (కథన భేరి) కార్యక్రమం చేపట్టి విద్యార్థి నిరుద్యోగులు ఏకమై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపారని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని,గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు ఫీజు రియంబర్మెంట్స్ 8400 కోట్లు పెండింగ్లో ఉన్నాయని ఆ బారం అంతా విద్యార్థుల తల్లిదండ్రుల పై భారం మోపుతున్న అని,ఈ ప్రభుత్వాలు సరైన సమయానికి స్కాలర్షిప్ లు, అందించలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. విద్యార్థులకు సమయానికి స్కాలర్షిప్ రాకపోవడంతో విద్యకు దూరమైతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా పెండింగ్ లో ఉన్న 8, 400 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ,తెలంగాణ విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలనీ,ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలనీ,టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ ఏబీవీ నాయకులు డిమాండ్ చేశారు. ఏ డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలియజేస్తూ ఇలానే విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ఈ నాలుగు డిమాండ్లను నెరవేర్చకపోతే రానున్న రోజు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంకెఆర్ కళాశాల అధ్యక్షుడు దమ్మజు అమితేష్, కావ్య,పవిత్ర,అంకిత, స్వంభవి,శివశంకర్, సంతోష్,శంకర్,తులసి రాథోడ్ ,ప్రేమ్ కుమార్, బానుప్రసాద్ ,ప్రవీణ్ ,ప్రేమ్ కుమార్, విక్రమ్, దయాకర్,అంజి, ప్రవీణ్ రాథోడ్, అసిఫ్,వినయ్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డికి సిఐటీయు ఘన సన్మానం

మందమర్రి ఆగస్ట్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కార్పొరేట్ సీఎంసి జిఎంగా విధులు నిర్వహిస్తూ, ఆగస్టు 31న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఏరియాకు విచ్చేసిన కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డి ఏరియా జిఎం గా విధులు నిర్వహిస్తున్న సమయంలో నిజాయితీగల అధికారిగా పేరు ఘడించడంతోపాటు, కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. ఏరియా జిఎం గా మోహన్ రెడ్డి పనిచేసిన కాలంలో కార్మికుల హెచ్ఆర్ఏ సమస్య పరిష్కారానికి కృషి చేసి, క్వార్టర్ లేని కార్మికులకు హెచ్ఆర్ఏ ఇప్పించడంలో మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. ఏరియాలో అతి తక్కువ కాలమే పని చేసిన, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిజాయితీగా, కార్మికుల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. రాజకీయ జోక్యం తో ఆయనను ఏరియా నుండి బదిలీ చేయగా, ఆయన బదిలీ నిలిపి వేయాలని జేఏసీ గా ఏర్పడి పోరాటం చేసినప్పటికీ యాజమాన్యం స్పందించలేదని, ఇటువంటి అధికారుల అవసరం సింగరేణికి ఎంతైనా ఉందని, ఇలాంటి వారు కార్మికుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు రామగిరి రామస్వామి, వివిధ గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు బేతి భరత్, ఆసిఫ్, చైతన్య రెడ్డి, సందీప్, సంతోష్, సంపత్, తిరుపతి, ప్రశాంత్, రమేష్,లు పాల్గొన్నారు.






## మహాత్మ జ్యోతిబాపూలే

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

### -ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఆధ్వర్యంలో..

### -బోయిని శ్రవణ్ కుమార్, బోయిని సంపత్, వరుణ్ అయ్యప్ప

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 23

మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజేఅబ్దుల్ కలాం కలలు కన్న గొప్ప భారతదేశాన్ని నిర్మించడం ఇప్పుడు ఉన్న విద్యార్థులతో సాధ్యమవుతుందని బోయిని శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఆర్గనైజేషన్ ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్, మాజీ ఎమ్మెల్యే కే లక్ష్మారెడ్డి సహకారంతో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బోయిని శ్రవణ్ కుమార్, బి సంపత్, వరుణ్ అయ్యప్ప లు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జీవిత లక్ష్యం, మానవతా విలువలు, తల్లిదండ్రులు, గురువులు, పాఠశాల వంటి అంశాలపై విలువలను గురించి తెలుపుతూ మోటివేషన్ చేశారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పెంపొందించు కోవాలని సూచించారు.విద్యార్థులు ఏపీజేఅబ్దుల్ కలాం ఆశించినట్లుగా గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టుటకు వారిచే మాట్లాడించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి, ఏటీపీ అనురాగిణి,ఫిజికల్ డైరెక్టర్ గడ్డం రామయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామలలో పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

## అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 23 వార్త మిర్రర్

పిఏ పల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో పారిశుద్ధ్యం పై నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపిడిఓ, ఎంపీవో,పంచాయతీ సెక్రటరీ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు రోడ్డుపైకి రాకుండా, మురుగు కాల్వల్లో మురుగు నీరు సక్రమంగా పారేలా గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండా లని సూచించారు.దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టాలని,ప్రజల ఆరోగ్యానికి మించిన ప్రాధాన్యం తనకు ఏమి లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అమరజీవి కామ్రేడ్ కుర్లపల్లి రాములు

## స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం

### సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 23అమరజీవి కుర్లపల్లి రాములు18వ వర్ధంతి నేలపట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ కుర్లపల్లి రాములు చనిపోయి18 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నారని అన్నారు.నేలపట్ల గ్రామంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ కూలి పోరాటాలు నిర్మించడంలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు. నిరంతరం పేద ప్రజల సమస్యలపై పరిష్కరించడంలో కుర్లపల్లి రాములు పాత్ర ఉందని అన్నారు.పార్టీ నాయకత్వం,కుటుంబ సభ్యులు పుష్పగుచ్చాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తుల శంకర్, నాయకులు బుట్టి కృష్ణ, దబ్బటి బక్కయ్య, సంజీవ, పబ్బతి వెంకటేశం,తడక చంద్రశేఖర్, కుర్లపల్లి సైదులు, కుర్లపల్లి గంగాధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..





## చింతపల్లిలో 68వ మండల స్థాయి

## ఎస్ జీ ఎఫ్ క్రీడ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి ఆగస్టు 23 వార్త మిర్రర్ :చింతపల్లి మండలం కుర్మ పల్లి గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లో ఏర్పాటు చేసిన 68వ చింతపల్లి మండల స్థాయి ఎస్ జీ ఎఫ్ క్రీడ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి, మండల స్థాయి ఎస్ జీ ఎఫ్ క్రీడ పోటీలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం పాఠశాల బృందం వారు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు.అంతే కాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, కృషి పట్టుదల ఉంటే యువత ఉన్నత శిఖరాన్ని చేరవచ్చు అని ఆయన పేర్కొన్నారు.యువత ఎలాంటి చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో పనిచేయాలని ఆయన సూచించారు.రానున్న భవిష్యత్తు అంతా భావి భారత పౌరుల యువత దేదని భారతదేశాన్ని మీరు మూల స్తంభం అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం విద్యార్థులకు క్విజ్, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు.అంతరిక్షం కు సంబందించి బొమ్మలు వేశారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వేముల మధు, అంతడుపుల గంగారాజం, కార్తీక్, గిరిధర్, గంగారాజం, నర్సయ్య లు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు

## కోహెడ ఎస్సై గా నూతన బాధ్యతలు స్వీకరించిన అభిలాష్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగష్టు 23

శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రస్తుత భధలిలో భాగంగా కరీంనగర్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి కోహెడ మండల పోలీస్ స్టేషన్ కి బదిలీ పై వచ్చిన ఎస్సై అభిలాష్ శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు.చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని, పౌరులు, యువత బాధ్యతా యుతంగా మెలగాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు జరిపిన, వినియోగించిన సరఫరా చేసిన ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా సహించబమన్నారు.సామాన్య పౌరులకు సేవలంది దిశగా పనిచెయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం అందించాలన్నారు.



## మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న తమిళనాడు రాష్ట్ర డిజిపి ఏవో వెంకటేశం దంపతులు

శంకర్‌పల్లి: ఆగస్టు 23: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామిని శుక్రవారం తమిళనాడు రాష్ట్ర డిజిపి ఏవో వెంకటేశం దంపతులు ఆయనను ఆయన సన్నిధానంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం దయాకర్ స్వామి వారికి మరకత శివాలయం స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు. దయాకర్ స్వామి మాట్లాడుతూ సమయం చూసుకొని మరకత శివాలయానికి వస్తానని ఏవో వెంకటేశం తెలిపారని పేర్కొన్నారు.






## శేరి గూడెం గ్రామంలో పోచమ్మ ఆలయం మరియు బొడ్రాయి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్

శంకర్ పల్లి ఆగస్టు 23 (వార్త మిర్రర్):

శంకర్ పల్లి మండలం శేరి గూడెం గ్రామం లో పోచమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ మరియు బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరియు కార్తీక్ రెడ్డి చేవెళ్ళ నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్యాత్మికతతో మనసు ప్రశాంతంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేరి గూడెం మాజీ సర్పంచ్ సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ బొల్లారం ఇంద్రసేనారెడ్డి కొండకల్ మాజీ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్, మాజీ ఎంపిటిసి బద్దం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మైలారం శ్రీనివాస్ శంకర్ పల్లి వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# క్షతగాత్రులను పరామర్శించిన మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్



విశాఖపట్నం వార్తమిర్రర్ బ్లాస్ట్ తర్వాత సహాయ పనుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యంమాజీ సీఎం వైయస్ జగన్ ధ్వజంఅనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసన్షియా ఫార్మా కంపెనీలో బ్లాస్ట్‌లో గాయపడి, అనకాపల్లి ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్, ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు.ఫార్మా కంపెనీ బ్లాస్ట్ ఘటనపై లోతైన దర్యాప్తు చేయాలి ఇకనైనా పరిశ్రమల్లో సేఫ్టీ మెజర్స్‌పై పక్కాగా దృష్టి పెట్టాలిభవిష్యత్తులో ఇలా ప్రమాదాలు జరగకుండా చూడాలిఅందుకు ప్రొటోకాల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి:మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్ డిమాండ్ఈ బ్లాస్ట్‌పై ప్రభుత్వం పెద్దగా స్పందించడం లేదుఅందుకే సహాయ చర్యల్లోనూ శ్రద్ధ చూపడం లేదుఅదే ప్రభుత్వ స్పష్టమైన ఉద్దేశంగా కనిపిస్తోందిబ్లాస్ట్ తర్వాత అంబులెన్సులనూ మొబిలైజ్ చేయలేదుకంపెనీ బస్సుల్లోనే బాధితులను ఆస్పత్రికి తరలించారు:శ్రీ వైయస్ జగన్ స్పష్టీకరణమా ప్రభుత్వ హయాంలో ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంచాలా వేగంగా స్పందించాం. గంటలోపే కలెక్టర్ వెళ్లారు24 గంటల్లో కోటి రూపాయల పరిహారం ఇచ్చాంగతంలో ఎవరూ అంత మొత్తం సహాయం చేయలేదుఅది కూడా అంత వేగంగా ఎవ్వరూ ఇవ్వలేదు: ప్రెస్‌మీట్‌లో గుర్తు చేసిన శ్రీ వైయస్ జగన్అనకాపల్లి:ప్రభుత్వ స్పందన లేదు: అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా కంపెనీలో బ్లాస్ట్ తర్వాత ప్రభుత్వ స్పందన ఏ మాత్రం సక్రమంగా లేదు. ఘటనపై స్పందించకూడదు అన్న తాపత్రయం ప్రభుత్వంలో కనిపించింది. 17 మంది చనిపోయిన దుర్ఘటనపై ఆరోజు సా.4 గం.కు మీడియాతో మాట్లాడిన హోం మంత్రి సహాయక చర్యల పర్యవేక్షణకు తాను ఘటనా స్థలానికి వెళ్తున్నట్లు చెప్పలేదు. మరో గంటకు మీడియాతో మాట్లాడిన కార్మిక శాఖ మంత్రికి కనీస సమాచారం లేదు. ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి కలెక్టర్ ఎప్పుడు వెళ్లారు? అధికారులు ఎప్పుడు వెళ్లారు? కమిషనర్ ఎప్పుడు వెళ్లారన్నది గమనిస్తే చాలా బాధ కలిగిస్తుంది. అంత తీవ్రస్థాయిలో ప్రమాదం జరిగినా తగిన సంఖ్యలో అంబులెన్సులు మొబిలైజ్ చేయకపోవడంతో కంపెనీ బస్సుల్లోనే బాధితులను ఆస్పత్రులకు తరలించారు.అదే ఆనాడు చూస్తే..:తమ ప్రభుత్వ హయాంలో, కోవిడ్ సంక్షోభ సమయంలో, 2020 మే నెలలో విశాఖలో ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన జరిగినప్పుడు ఎలా స్పందించామో.. తేడా మీరే చూడండి.ఆ ఘటన తెల్లవారు జామున 3.40 గం.కు జరిగితే ఉ.5 గం.కల్లా కలెక్టర్, కమిషనర్ సంఘటనా స్థలానికి వెళ్లారు. అప్పటికే పెద్దసంఖ్యలో అంబులెన్సులు మొహరించి, ప్రతి బాధితుడికి తోడుగా నిల్చాం. ఉ.6 గం.కల్లా సీనియర్ నాయకులంతా ఘటనా స్థలానికి వెళ్లి, సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించారు. అదే రోజు ఉ.11 గం.కల్లా నేను స్వయంగా అక్కడికి చేరుకుని బాధితులను పరామర్శించాను. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఘటన తర్వాత కేవలం 24 గంటల్లోనే ఏకంగా కోటి రూపాయల పరిహారం అందించాం. అలా రూ.30 కోట్లు అందించి బాధితులకు తోడుగా నిలబడ్డాం. మరోవైపు అస్వస్థతకు గురైన వారందరినీ తక్షణమే ఆస్పత్రిలో చేర్చాం. మూడు రోజులు ఆస్పత్రిలో ఉన్న వారికి రూ.10 లక్షలు, ఆస్పత్రుల్లో చేరిన వారికి రూ.3 లక్షల పరిహారం అందించడంతో పాటు, స్వల్ప చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన వారందరికీ రూ.25 వేలు ఇచ్చాం. ప్రమాదం జరిగిన కంపెనీ చుట్టూ ఉన్న 5 గ్రామాల్లో 15 వేల మందికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేసి, వారికి తోడుగా నిలబడ్డాం. బాధితులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎలా స్పందించాలన్న దానికి ఇవన్నీ ఉదాహరణలు. తేడా గమనించమని కోరుతున్నాను.చంద్రబాబు. పరనింద:అచ్యుతాపురం సెజ్ బ్లాస్ట్ తర్వాత, ఇక్కడికి వచ్చిన సీఎం చంద్రబాబు, గత మా ప్రభుత్వంపై నిందలు మోపి, సమస్య నుంచి ప్రజల దృషి మళ్లించే ప్రయత్నం చేశారు. మరి అంతకు ముందు 2014%-%19 మ్యధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు జరగలేదా? జరిగాయి. దుర్ఘటనలు ఎప్పుడైనా, ఎవరి హయాంలో అయినా జరగొచ్చు. కానీ, ఆ ఘటన తర్వాత ప్రభుత్వం ఎలా స్పందించింది అనేది ముఖ్యం. బాధితుల పట్ల సానుభూతి చూపాలి. ఘటనకు బ్యాధ్యత తీసుకోవాలి. ఆరోజు, ఆ రెండూ మా ప్రభుత్వం చేసింది.సెక్యూరిటీ ప్రొటోకాల్:ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ తర్వాత, ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైలెవెల్ కమిటీ వేసి ఫ్యాక్టరీ సెక్యూరిటీ, పొల్యూషన్ కంట్రోల్.. రెండూ క్రోడీకరించి, కంపెనీల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్‌పై నివేదిక కోరాం. ఆ కమిటీ నివేదిక మేరకు, కంపెనీల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్ధారిస్తూ.. అదే ఏడాది ఆగస్టులో జీవో జారీ చేశాం. దాని ప్రకారం అన్ని రెగ్యులేషన్స్ వేర్వేరు లోకేషన్లలో కాకుండా.. అన్నీ క్రోడీకరించి, ఒకే చోటుకు తీసుకొచ్చాం. ఇంకా దాంట్లో ముఖ్యమైంది.. ప్రతి కంపెనీ కూడా సెల్ఫ్ కంప్లెయిన్స్ రిపోర్ట్ ఇవ్వాలి. ఒకవేళ ఆ నైపుణ్యం కంపెనీకి లేకపోతే.. అందుకోసం అక్రిడేటెడ్ థర్డ్ పార్టీ ఏజెన్సీని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ సెక్యూరిటీ ప్రొటోకాల్ ఇప్పుడూ అమల్లో ఉంది. దాన్ని ఈ ప్రభుత్వం మానిటర్ చేసి ఉంటే, ఇలాంటి ఘటనలకు తావుండేది కాదు.పాలనపై దృష్టి లేదు: దురదృష్టవశాత్తూ ఈ ప్రభుత్వానికి పరిపాలనపై దృష్టి లేదు. ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, సూపర్ టెన్ పేరుతో ఇచ్చిన హామీల అమలుపైనా చిత్తశుద్ధి లేదు. వారి ధ్యాస అంతా రెడ్‌బుక్ పరిపాలనపైనే. ఎక్కడికక్కడ రెడ్‌బుక్ తెరవడం.. ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడం కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం. అదే రెండున్నర నెలల నుంచి ఈ ప్రభుత్వ పాలన.అవన్నీ కాకుండా, ఈ ప్రభుత్వం పరిశ్రమల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్‌పై దృష్టి పెట్టి ఉంటే, ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావు. ఇలా కార్మికులు బలయ్యే వారు కారు.అదే మీ జగన్ ఉండి ఉంటే..అదే ఈరోజు మీ జగన్ సీఎంగా ఉండి ఉంటే.. స్కూళ్లు బాగుపడి ఉండేవి. ఇంగ్లిషు మీడియం, టోఫెల్ తీసి ఉండేవాళ్లు కాదు. నాడు%-%నేడు కార్యక్రమాలు కొనసాగేవి. గోరుముద్ద కార్యక్రమం బాగా జరుగుతూ ఉండేది.ఇంకా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు రావడం లేదు. దీంతో రోగులకు పథకంలో చికిత్స అందడం లేదు. అయినా పట్టించుకునే నాధుడు లేడు. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్, గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మూడు నెలలకొకమారు విద్యాదీవెన కింద తల్లుల ఖాతాల్లో జమ అయ్యేది. ఈరోజు రెండు త్రైమాసికాలు అయిపోయాయి. మూడో త్రైమాసికం కూడా పూర్తి కావస్తోంది.

## శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం నుండి నిర్మాణంలో ఉన్న తరగతి గదుల్లోకి మార్పు



మిర్యాలగూడ , ఆగస్టు 23:-( వార్త మిర్రర్) జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరిశర్మ శుక్రవారం సందర్శించి శిథిలావస్థలో ఉన్న నాలుగు తరగతి గదులను ఖాళీ చేయించి నిర్మాణంలో ఉన్న తరగతి గదులలో విద్యార్థులు కూర్చునే విధంగా చర్యలు తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపునీరు నిండి ఉండుటం గమనించి గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించుటకు ఆదేశించారు. మండల పరిధిలోని పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉండి పైకప్పులు బలహీనంగా ఉన్న పెచ్చులు ఊడుతున్న గదులలో విద్యార్థులను కూర్చోబెట్టకూడదని ప్రధాన ఉపాధ్యాయులను కోరారు. వర్షాల వలన బలహీనంగా ఉన్న ప్రహరీ గోడల వద్ద, విద్యుత్ స్తంభాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ఉన్నారు.

## ఐక్యంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

### ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టులకు సభ్యత్వ కార్డులు




విశాఖపట్నం వార్త మిర్రర్ ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ , ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ లు సంయుక్తంగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. శుక్రవారం ఉదయం ఇక్కడ పౌర గ్రంథాలయంలో ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ యూనిట్ కార్యవర్గానికి నూతన సభ్యత్వ కార్డులను శ్రీనుబాబు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు చేయాల్సిన సంక్షేమం చేస్తాయని అయితే వాటిపైనే పూర్తి స్థాయిలో ఆదారపడకుండా స్థానిక అసోసియేషన్ లు కూడా సభ్యుల సంక్షేమానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. అలాగే సాటి జర్నలిస్టు కష్టనష్టాల్లో కూడా పాలు పంచుకోవాలని సూచించారు. అంతకు మించి ఆరోగ్య భీమా, ప్రమాధ బీమాతో పాటు ప్రభుత్వపరంగా సంక్రమించే సంక్షేమ పథకాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో అక్రిడేషన్, అటాక్స్ తో పాటు సంక్షేమ కమిటీల్లోనూ యూనియన్లకు ప్రాతినిధ్యం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ, కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఎప్పటిలాగే వినాయకచవితి, విజయదశమి, పర్వదినం వేడుకలను ఈ ఏడాది కూడా తమ యూనియన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్రాడ్ కాస్ట్ విశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ ల ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా నూతన సభ్యత్వం స్వీకరించనున్నట్లు వీరు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మళ్ల దేవ త్రినాథ్, రాజశేఖర్, నాయుడు, అంబటి శేషు, శివ దిలీఫ్, సురేష్, గోపి పాల్గొన్నారు

## జడ్.పి.హెచ్.ఎస్ బకాల్ వాడ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం




మిర్యాలగూడ, ఆగస్టు:-23 (వార్త మిర్రర్) విద్యార్దులు అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని కనపరిచి అధ్యయనం చేయాలనీ మిర్యాలగూడ పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ బక్కల్ వాడ పాఠశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ టీచర్స్ అన్నారు. చంద్రయాన్ 3 ఆవిష్కరణ అనంతరం ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ ప్రయోగ స్ఫూర్తితో విద్యార్థుల్ని శాస్త్రీయ దృక్పథం వైపు మరలించాలన్న సంకల్పంతో ఏర్పాటుచేసిన 'నేషనల్ స్పేస్ డే' తీమ్ "చంద్రున్ని సృశించడం మానవ జీవితాలకు అమృత స్పర్శ భారతదేశ అంతరిక్ష విజయ గాధ"ఇస్రో ఇచ్చిన పిలుపుమేరకు బుకాలు వారిలో విద్యార్థిలకి స్పేస్ పరిశోధనల మీద అవగాహన కలిగించడం జరిగింది. ఫిజికల్ సైన్స్ టీచర్ తలకోల శ్రీనివాస్ రెడ్డి రాకెట్ నిర్మాణం పనితీరును గురించి వివరించగా, ఫిజిక్స్ టీచర్ ఉదయ భారతదేశం ఇవ్వాలా శాస్త్ర సాంకేతిక రంగంలో ముందు ఉండటానికి గతంలో పాలకులు తీసుకున్నటు వంటి శాస్త్రీయ వైఖరి కారణమని, శాస్త్ర పరిశోధన రంగాల్లో విద్యార్థులు చొరవ చూపడానికి పాఠశాల కళాశాల విశ్వవిద్యాలయాల్లో శాస్త్రీయ పరిశోధనలకు అత్యధిక నిధులు కేటాయించాలని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి చంద్రయాన్ స్ఫూర్తిని కొనసాగించాలని శ్రీనివాస రావు నాగరాజు యాదగిరి రెడ్డి శ్రీనివాస్ మాధవి పద్మావతి కోరారు.

## సబ్ కలెక్టరేట్ కార్యాలయంగా మారనున్న మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయ




మిర్యాలగూడ , ఆగస్టు 23:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయం 49ఏళ్లకు సబ్ కలెక్టర్ కార్యాలయంగా మారనుంది. గత 2 నెలల క్రితం రాష్ట్రంలోని 15 రెవిన్యూ డివిజన్ లకు నూతనంగా నియమితులై ప్రొబేషన్ పూర్తి చేసుకున్న ఐఎఎస్ అధికారులను సబ్ కలెక్టర్లుగా నియమించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వాటిలో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ రెవిన్యూ డివిజన్లున్నాయి. గురువారం రాత్రి 15 దివిజన్లకు గాను 7 డివిజన్లకు సబ్ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందులో మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ ఉంది, దేవరకొండ డివిజన్ లేదు. మిర్యాలగూడ డివిజన్ కు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేసిన ఐఎఎస్ అధికారి అమిత్ నారాయణ మాలేటి ను మిర్యాలగూడకు నియమించారు. రెండు, మూడు రోజులలో ఆయన బాధ్యతలు చేపట్టను న్నారని తెలిసింది. 12 డిసెంబర్ 1973లో మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేశారు. అప్పట్లో మిర్యాలగూడ, హుజుర్నగర్, దేవరకొండ పెద్ద తాలూకాలు, తాలూకాల అసెంబ్లీ నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ అనంతరం 5 తాలూకాలు, 5 నియో జకవర్గాలు డివిజన్ పరిధిలో వుండే. ప్రజలకు పాలన చేరువ చేయాలన్న సంకల్పంతో టిడిపి ప్రభుత్వం వ్యవస్థ తీసుకు రాగా మిర్యాలగూడ డివిజన్ ఒక మునిసిపాలిటీ 24 మండలాలున్నాయి. జనవరి 31, 1987 నుండి 30-6-1987 అప్పటి ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారి బీపీ ఆచార్య సబ్ కలెక్టర్ గా పనిచేశారు. మళ్లీ రెవిన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణ మిర్యాలగూడ డివిజన్లో కేవలం 12 మండలాలు, ఒక మునిసిపాలిటీ ఉంది. ఏంతో విశాలంగా ఉన్న మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ చిన్నగా మారింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో అన్ని అర్హతలున్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలన్న ఆందోళన కూడా జరిగింది. మిర్యాలగూడను జిల్లాగా చేయాలన్న కోరిక నెరవేరలేదు? సబ్ కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుతో మిర్యాలగూడను ఉప జిల్లాగా పేర్కొనవచ్చా అని సంబర పడిపోతున్నారు. మొత్తంమీద మిర్యాలగూడలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుతో కొంత మేర జిల్లా సాధన ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు.

# మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్


## మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ అర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా అర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. అర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.



# ప్రభాస్‌పై అర్షద్ వార్సీ వ్యాఖ్యలు

## చర్యలు తీసుకోవాలంటూ మంచు విష్ణు లేఖ



కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి తక్కువ చేస్తూ బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ మాట్లాడిన తీరుపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు స్పందించి ఖండించారు. తాజాగా మూవీ అర్టిస్ట్స్ అసోసియేషన్ మా అధ్యక్షుడు మంచు విష్ణు ఈ విషయంలో మూవీ అండ్ టీవీ అర్టిస్ట్స్ అసోసియేషన్ కు లేఖ రాశారు. 'కల్కి 2898 పై తన అభిప్రాయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అర్షద్ వార్సీ పంచుకున్నారు. అయితే ఈ క్రమంలో అయన ప్రభాస్ పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అవి టాలీవుడ్ నటుడు, అభిమానుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో మంచు విష్ణు పేర్కొన్నారు. 'ప్రతి వ్యక్తికి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంది. దాన్ని మేమూ గౌరవిస్తున్నాం. కానీ, అర్షద్ వ్యాఖ్యలు ప్రభాస్‌ను తక్కువ చేసేలా ఉన్నందుకు బాధపడుతున్నాం. సోషల్ మీడియా ఇలాంటి విషయాలు త్వరగా వైరల్ అవుతాయి. అ విషయాన్ని అందరూ గమనించాలి. మాటకు చాలా శక్తి ఉంటుంది. అది ఇద్దరి మధ్య బంధాలను బలపరచగలదు, గొడవలూ సృష్టించగలదు. అర్షద్ కామెంట్స్ నెగిటివిటీని తీసుకొచ్చేలా ఉన్నాయి. నటీనటుల మధ్య ఐక్యత, గౌరవం కోసం ఎప్పుడూ ముందుండే లసోసియేషన్ అర్షద్ వ్యాఖ్యలపై స్పందిస్తుందని నమ్ముతున్నాం. మీ మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి కామెంట్స్ చేయకుండా అయనకు సూచనలు చేస్తారని అశిస్తున్నాం. ప్రాంతాలతో, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతను కాపాడుకుందాం అని తన లేఖలో మంచు విష్ణు అన్నారు.



# చీరకట్టులో కవ్విస్తున్న మహానటి

కీర్తిసురేష్ ..
ఆచితూచి లు చేస్తోంది. అందరు హీరోయిన్స్‌లా కాకుండా ఈ అమ్మడు లు చాలా విభిన్నంగా ఉంటాయి. నటనకు ప్రాధాన్యత ఉన్న లను ఎంపిక చేసుకుంటూ దూసుకుపోతోంది మన మహానటి. నేను శైలజ తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు.. వరుసగా అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. తెలుగు, తమిళ్ ల్లో లు చేస్తూ ఇప్పడూ హిందీలోకి అడుగుపెట్టడానికి రెడీ అవుతోంది కీర్తిసురేష్. తెలుగు, తమిళ్ భాషల్లో సూపర్ హిట్ లు చేసింది. దాదాపు అందరు టాప్ హీరోలతో కలిసి నటించింది ఈ వయ్యారి భామ. ఈ మధ్యకాలంలో ఈ చిన్నది కాస్త గ్లామర్‌గా కనిపిస్తూ అభిమానులకు షాక్ ఇస్తోంది. మహేష్ బాబు హీరోగా నటించిన సర్కారు వారి పాట తర్వాత కీర్తి సురేష్ తన గ్లామర్ తో కవ్వించింది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ తన అందంతో కవ్విస్తోంది. కీర్తి క్రేజీ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో కవ్వించే ఫోజులు ఇచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోల పై మీరు ఓ లుక్కేయండి.



# క్లైమాక్స్ చిత్రీకరణలో పుష్ప-2

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తున్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సినిమా అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం పుష్ప ది రూల్ క్లైమాక్స్ ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు మేకర్స్ స్పెషల్ సాంగ్ షూట్ చేయడానికి రెడీ అవుతుండగా.. క్లైమాక్స్ షూట్‌తో అగ్రభాగం షూట్ పూర్తి కానుందట. చివరి షెడ్యూల్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ÷-లక్లైమాక్స్ పూర్తయిన తర్వాత సాంగ్ షూట్‌పై నిర్ణయం తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ అప్‌డేట్ పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, అల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తు?ండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు

# హను-మాన్ హీరో మిరాయ్

'హను-మాన్'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకుని, సూపర్ హీరో క్రేజ్‌ని సొంతం చేసుకున్న యంగ్ హీరో తేజ సజ్జా మరో పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. శుక్రవారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'మిరాయ్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్ విషయానికి వస్తే.. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జా మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్‌గా కనిపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్ డ్రాప్‌లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని ఆకర్షించడమే కాకుండా.. సినిమాపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. ఈ సినిమాను 8 భాషల్లో 18 ఏప్రిల్, 2డి, 3డి వెర్షన్‌ల లో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038